16 పేజీలు సంపుటి 5 సంచిక 20 ఆంధ్ర ప్రాంగణం ఏపీ పక్షపత్రిక 1-4-77 1 రూపాయి

కాగడా

ఎన్నికల ఫలితాలు : సైడ్‌లైట్స్

జనతా గెలుపు : పరిశ్రమ సంతృప్తి

జనతా పార్టీకి కాగడా హెచ్చరిక

మద్రాస్ బై నైట్ : స్పెషల్ ఫీచర్

మంత్రివర్గ నిర్మాణం : ప్రజల విజృంభణ



ఎడిటోరియల్

సంభవామి యుగే యుగే

చెప్పినట్టు వినకపోతే మీకూ కటకటాల బ్రతుకు తప్పదు అంటూ ఫిలిం పరిశ్రమలోని ఎందరో మహానుభావుల్ని బెదరించి పారిశ్రామికుల మనుగడకు ప్రతిక్షణం ముప్పుగా పరిణమించిన శుక్లా, రాజ్యాంగాన్ని రచ్చకీడ్చి లంగా జాకెట్లు చింపిపారెయ్యటంలో ప్రధానపాత్ర వహించిన గోఖలే, జనాభా పెరక్కుండా వుండడంకోసం కనిపించిన మగవాళ్ళ మగతనాన్ని నీచాతినీచంగా కొసిపారేయించిన సంజయ్‌గాంధీ బన్సీలాల్, ఎమర్జన్సీ పేరుతో యిన్ని అకృత్యాలకూ అవకాశం కల్పించిన "సర్వంసహా మహాసామ్రాజ్ఞి" ఇందిరాగాంధీ, కీళ్ళు సడలి ముఖాలు నలిగి నోటమాట లేకుండా మూర్ఛపోయారు యీ ఎన్నికల్లో. ప్రజాస్వామ్యానికి ప్రభువులైన ప్రజల్ని పందులకంటె హీనంగా చూసిన ప్రభుత్వం, విజృంభించిన ప్రజాశక్తి విప్లవాత్మక పోరాటంలో పీగిపోయింది. కనీవినీ ఎరుగని ఘనవిజయాన్ని సాధించి పెట్టారు ప్రజలు ప్రతిపక్షాల కూటమి జనతాకు. జనతా గద్దెకెక్కింది. ఈ జనతాలో వున్న వాళ్ళందరూ ఒకే పక్షానికి చెందిన వాళ్ళూ ఒకేభావాలు కలవాళ్ళూ కారు. కనుకనే ఏ ఒక్కరి ఆధిపత్యంలోనో అవినీతి కార్యక్రమాలు కొనసాగిపోయే అవకాశంవుండదు. "ప్రజాభిమానంతో గెలిచి ప్రభువులైన పెద్దలకు పోలీసు బందోబస్తు దేనికి?" అని ప్రశ్నించారు జార్జి ఫెర్నాండేస్. "ప్రధానమంత్రి ఎన్నిక పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులందరి ఆమోదంతోనూ జరగనప్పుడు ఇందిరాగాంధీ ఎన్నికకూ మొరార్జీ ఎన్నికకూ తేడా ఏమిటి" అని ఎదురు తిరిగారు మోహన్‌ధారియా. ప్రభుత్వపక్షంలోనే ఆరోగ్య కరమైన "ప్రతిపక్షవాదుల" వంటి సభ్యులున్నందున ప్రజాస్వామ్యపు భావి భారత మహోజ్వల భవిష్యత్తుకు శుభసూచన. ఏ ఒక్కరి అభిప్రాయాలకో గాక "సమిష్టి" నిర్ణయాలకు అవకాశం ఏర్పడ్డం ఎంతైనా అవసరం.

మంత్రివర్గ నిర్మాణంలో జనతా పార్టీకీ సి. ఎఫ్. డి.కీ మధ్య కొన్ని రభసలు జరిగాయి. పూర్వం ఇందిరకూ మొరార్జీకీ మధ్య జరుగలేదు గనుకనా! కాని యీనాడు ప్రజలే ప్రభువులు, వారే నాయకులు. నాయకులు నిమిత్తమాత్రులు. కనుకనే ప్రజలుగాని పార్టీలకు చెందిన వర్కర్లుగాని "మాట్లాడకుండా మంత్రివర్గంలోకి చేరవలసింది"గా "ఘరావో"లు చేసి తమ బలం చూపగలిగారు జగ్‌జీవన్‌రామ్‌కీ ఫెర్నాండేస్‌కీ! జగ్‌జీవన్ మీదకు ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థులు జరిపిన దాడీ, ఫెర్నాండేస్ మీదకు పార్టీవర్కర్లే ఎదురు తిరిగి "గెలిచిన సీటుకు రాజీనామాయివ్వ"మన్న ధోరణీ, పెద్దపెద్ద పదవుల కండూతి మీద విజయలక్ష్మీ పండిట్ వెల్లడించిన యేహ్యభావమూ అందర్నీ ఒక తాటిమీదకు తెచ్చాయంటే యిదే నిజానికి ప్రజాస్వామ్యమంటే! ఈ నవతకూ యువతకూ విప్లవాత్మక పరిణామాలకూ కాగడా జోహార్లు పలుకుతోంది.

రావణ కుంభకర్ణ అకంపన ప్రకంపనాది ప్రజాస్వామ్య విధ్వంసకులకు ప్రస్తుతం ఓడిపోయిన కాంగ్రెస్‌పార్టీయే తగిన బుద్ధి గరపబోతోంది! ఇది మరింత శుభసూచన. కాంగ్రెస్ కూడా కళ్ళు తెరిచింది. ఇక మిగిలింది దుష్టశిక్షణా శిష్టరక్షణా మాత్రమే.

ఎవరీ జయప్రకాష్? అంటూ యీ తరానికిచెందిన కొందరికి జయప్రకాష్‌ను పరిచయం చేసింది ఒక ఏడాదిముందు కాగడా. "పరిత్రాణాయ సాధూనాం....ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే" అన్నట్టుగా తన జీవితానికి చెందిన "రెండవ స్వాతంత్ర్య పోరాటం"లో అఖండ విజయాన్ని సాధించిన భారత భాగ్యవిధాత శ్రీ జయప్రకాష్‌కు కాగడా జోహార్లు! ఆ మహనీయుణ్ణి మరో పాతికేళ్ళయినా మనకు మిగల్చాలని ప్రార్థిద్దాం భగవానుణ్ణి.

—ఎడిటర్

శ్యామ్ బెనిగల్‌తో వాణిశ్రీ వివాహం

కుమారి వాణిశ్రీ దర్శకుడు శ్యామ్ బెనిగల్‌ను వివాహమాడబోతున్నదన్న వార్త యిప్పుడు ధృవపడింది. అంకూర్ చిత్రం చూసిన తర్వాత వాణిశ్రీలోని "ఆర్టిస్టు" నిద్ర లేచిందట. ఆయన్ను చూసిన తర్వాత ఆ అభిమానం ప్రేమగా పెంపొందిందట. శ్యామ్ బెనిగల్ దర్శకత్వం వహిస్తున్న రవిరాజ్ వారి చిత్రం పూర్తి కావచ్చింది. ఈ చిత్ర నిర్మాణ కాలంలో వీరి ప్రేమలకు సరైన అవకాశం ఏర్పడిందనీ, శ్యామ్ బెనిగల్ తన అభిప్రాయాన్ని వెల్లడించారనీ వాణిశ్రీ మహదానందంతో ఒప్పుకున్నదనీ యింతవరకూ వచ్చిన వార్తలు యిప్పుడు ధృవపడ్డాయి. "మా వివాహం త్వరలోనే గురువాయూర్‌లో జరగబోతోంది" అని స్పష్టం చేసింది యిప్పుడు కుమారి వాణిశ్రీ!

ఓడిపోయిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో

పరకాయ ప్రవేశం

మాజీ ప్రధానమంత్రి శ్రీమతి గాంధీకి నమస్కారాలు!

నమస్కారాలు!

మీకు ఔరంగజేబు కథ తెలుసునా?

తెలుసు. మొగల్ సామ్రాజ్యపు కడపటి చక్రవర్తి.

మొగల్ సామ్రాజ్యపు కడపటి చక్రవర్తి ఔరంగజేబుకాదు. మహమ్మద్‌షా జఫర్!

కావచ్చు. కాని చక్రవర్తిగా అతడికి అంతగా పేరు లేదుగా!

ఎందువల్ల!

సామ్రాజ్యం శిధిలమై పోతున్న సమయంలో పేరెక్కడ నిలుస్తుంది గనుక!

కాగా యిప్పుడు యీ ఎన్నికలతో మీ సామ్రాజ్యం శిధిలమైపోయింది. మీ పేరు ప్రఖ్యాతులు తుడిచి పెట్టుకుపోయినట్టేనా?

అదే ఆలోచిస్తున్నాను. తుడిచిపెట్టుకుపోయినట్టో పోనట్టో యింకా చెప్పలేను. ఆలోచిస్తున్నాను యేం చెయ్యాలన్నది!

అది సరే! అసలు విషయానికి వస్తాను. ఔరంగజేబును గురించి మీకేమి తెలుసు?

ఎంత చక్రవర్తి అయినా టోపీలు కుట్టుకుని వాటిని అమ్ముకుని సర్వ సామాన్యుడుగా బ్రతికాడు!

అది నిజమే కావచ్చు. కాని అన్నదమ్ముల్ని చంపి తండ్రిని జైల్లోకి తోసి సింహాసనం ఆక్రమించుకున్నాడు, ఇది కాదంటారా?

ఎలా కాదంటాను? చరిత్ర అంతేగదా మరి!

అది తప్పునా కాదా?

మహా ఘోరం!

అంత మహాఘోరాన్ని కూడా అతడు ఎలా కమ్ముకో గలిగాడో ఆ డైరీ చదివారా?

చదవలేదు!

అఖండ భారత సామ్రాజ్యమంతా ఒకే ఛత్రం క్రింద నిలబడాలన్నదీ ఎంపైర్ బాగుండాలన్నదీ తనకోరికకాగా, ఎంపైర్‌ను నాశనం చేసి గుజరాత్ ఒకడూ బెంగాల్ ఒకడూ హైదరాబాద్ ఒకడూ ఆక్రమించుకుని కూర్చుందామనుకునే సరికి ఎంత సోదరులైనా సరే ఆయుర్మార్గుల్ని మట్టుబెట్టి సామ్రాజ్యం శిధిలం కాకుండా కాపాడ్డం తన ధర్మమనుకున్నాడట! బాగుండలేదూ యీ ఆర్గుమెంటు?

బాగుంది!

సామ్రాజ్య సంరక్షణకూ అన్నదమ్ముల చిత్ర వధలకూ అడ్డుగా నిలబడ్డ తండ్రిని కూడా సామ్రాజ్య రక్షణకుగాను జైల్లోకి తోసేశానన్నాడు. దీన్నికాదనగలమా?

అనలేము!

కాగా ఔరంగజేబు తప్పేముంది?

ఏమీలేదు!

అలాగే మీరు ప్రధానిగా ఎమర్జన్సీ డిక్లేర్ చేసి మహామహులైన ప్రతి పక్షనాయకుల నందర్నీ కటకటాల్లోకి తోసేశారు. దేశభద్రతా స్టెబిలిటీయే గదా మీ లక్ష్యం?

తప్పకుండా! అదే నా లక్ష్యం!

ఎన్నో ఎన్నెన్నో ఘోరాలు జరిగిపోయాయి మీ ఎమర్జన్సీలో! ఒప్పుకుంటారా?

నేను చెయ్యలేదు ఆఘోరాలు. చేసిన వాళ్ళు నాకు చెప్పలేదు. అసలు నాకా ఘోరాల సంగతే తెలియదు యిప్పటిదాకా!

ఇప్పుడు తెలిశాయా?

తెలిశాయి! కాని ఏం చెయ్యగలను?

చరిత్రలో ఔరంగజేబు మిగిలిపోయిన ఖ్యాతే మీకూ మిగిలిపోయింది. కాదంటారా?

ఔరంగజేబు అన్నదమ్ముల్ని చంపాడు. తండ్రిని జైల్లో పెట్టాడు. నేనా పని చెయ్యలేదే!

ప్రజలు మీకు అన్నదమ్ముల్లాటివాళ్ళు కారా? జయప్రకాష్ తండ్రిలాటి వాడు కాదా?

లాటి వాడు కావచ్చేగాని తండ్రి ఎలా అవుతాడు? ప్రజలు ప్రభుత్వాలకి లొంగి బ్రతకవలసిన వాళ్ళు. అన్నదమ్ములెలా అవుతారు?

మీకు అన్నదమ్ములు లేరా?

కొడుకులు మాత్రమే ఉన్నారు!

ఆ కొడుకువల్లనే గదా మీరిప్పుడు యింత దెబ్బ తిన్నది?

అది అందరూ అంటున్నారు. నేను ఒప్పుకోను. నా కొడుక్కీ వస్తుంది ఒకనాడు ఒక మంచిరోజు!

ఎలా వస్తుందనుకుంటున్నారు యింక జరిగాక?

రేపు సి. ఎఫ్. డి. నా పార్టీలోకి రాదా? అన్నా డి. ఎం. కె. నాది కాదా? స్ట్రెంక్తు పెంచుకుంటాను. విజృంభిస్తాను!

అలాగే జరుగుతుందంటారా ఎప్పటికైనా? నాది అని మీ రనుకుంటున్న అన్నా డి. ఎం. కె. యిప్పుడు మీరు ఓడి పోయాక జనతాకు మద్దత్తు ప్రకటించిందే!!

రేపు నా స్ట్రెంక్తు పెరిగినప్పుడు మళ్ళీ ఆ మద్దత్తు నాకే ప్రకటిస్తుంది. రాజకీయాల్లో యీ పెరుగుడు దిగుళ్ళు సహజం. పెద్దల్లో పదవుల కండూతి బ్రతికి వున్నంత వరకూ రాజ్యాలూ రాజరికాలూ సింహాసనాలూ మారుతూనే వుంటాయి, నాకా ఆశవుంది. నాయకులన్న వాళ్ళకి ఆ బలహీనతా వుంది!

సో—మీ సామ్రాజ్యం పూర్తిగా శిధిలమైపోయిందని మీరనుకోవడం లేదు! అంతే గదా?

(తరువాయి 15వ పేజీలో)

ముఖచిత్రాలు : డి. వి. ఎస్. వారి 'జీవితనౌక'లో కుమారి జయప్రద : జగపతి వారి 'బంగారు బొమ్మలు'లో కుమారి మంజుల

ఎన్నికలు : సినిమాలు : అవీ యివీ ఎన్నో

సైడ్ లైట్స్

టెలిఫోన్ చెప్పేసింది జనగణమన అని!

జనతా విక్టరీ ఫిలిం యిండస్ట్రీ తన విక్టరీగా తీసుకుంది. బొంబాయి పరిశ్రమలోనేకాదు మద్రాసుపరిశ్రమలో కూడా సర్వాత్రా మహదానందం తాండవించింది. ప్రధాని యిందిరాగాంధీ ఓటమీ ఆమె కుమారుడు సంజయ్‌గాంధీ ఓటమీ పరిశ్రమలోని యావన్మందినీ ఎంత దిగ్భ్రాంతి పరచిందో అంతగానూ ఆనందంలో ముంచింది. సమాచార మంత్రి శుక్లా ఓటమి వార్త వినగానే చాలామంది చాలా కంపెనీల్లో హర్షధ్వానాలే కాదు ఒళ్ళు మరచి ఆనందంతో డాన్సులు కూడా చేశారు. పాత్రికేయుల సంగతి సరేసరి! నరకాసుడు చచ్చినంతగా దీపావళి చేసుకున్నారు మతాబాలూ తారాజువ్వలూ సమయానికి లేకపోయాయన్న విచారంతోనే.

ఎలక్షన్ రిజల్ట్సు చెప్పడం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడ్డ టెలిఫోన్ డిపార్టుమెంటు ఇందిరాగాంధీ ఓటమిని గురించి రాత్రి రెండుగంటల వరకూ చెప్పలేక కుక్కచావు చచ్చింది. హీరో కృష్ణ ఆఫీసు జంతర్‌మంతర్ జనతా ఆఫీసు అన్నంతగా మారిపోయింది. డజన్ల కొద్దీ ప్రముఖులతో కలకల్లాడిపోయింది. రేడియోలో వచ్చిన కాంగ్రెస్ విజయం వార్తలు (ముందుగా ఆంధ్రా రిజల్ట్సు ఎనౌన్స్ చెయ్యడంతో) మహా బాధ కలిగించేశాయి. గోఖలే పోయాడు—చప్పట్లు! శుక్లా పోయాడు—చప్పట్లు! మరొకడూ మరొకడూ పోయాడు—చప్పట్లు! ఇందిరవిషయం తెలియడంలేదు! అనుమానాలు!! కాగడా శర్మ అడిగేశాడు రాత్రి ఒంటి గంటకు దగ్గరగా టెలిఫోన్ వాళ్ళని తెగ నవ్విస్తూ "యీజ్ దేర్ ఎనీ "జనగణ మన" అని! వెంటనే చెప్పేసింది టెలిఫోన్ ఆవూ దూడా రెండూ కూడా పోయాయని. అంతే, కాగడాశర్మ ఫోన్లతో పరిశ్రమలోని కొంపలూ ఆఫీసులూ అన్నీ నిద్రలేచి పోయాయి. ఆ రాత్రి ఇంకెవరూ నిద్రపోలేదు!

శ్రీ పుల్లయ్యగారితో సహా దిగ్భ్రాంతులైపోయారు కాగడా జోశ్యానికి!

ఎలక్షన్స్‌కు ముందు కాగడాశర్మ చెప్పిన "కాంగ్రెస్ ఘోరపరాజయా"నికి చెందిన జ్యోతిషాన్ని పలువురు నమ్మలేదు! కాగడాశర్మతో ఏకీభవించింది హీరో కృష్ణ పి. ఎ. పి. సుబ్బారావుగారు మాత్రమే. "వస్తే బలమైన ప్రతి పక్షం వస్తుంది గాని కాంగ్రెస్ పోదు పోరా!" అన్నారు శ్రీ పుల్లయ్యగారు లుంగీ పైకి లాక్కుని. "ఇందిరా గాంధీ కూడా పోయే అవకాశం పుష్కలంగా వుంది" అనగానే 'పోరా! మరీ వెధవ కబుర్లు" అన్నారాయన మరింతగా వ్యతిరేకిస్తూ. ఆ తర్వాత పుల్లయ్యగారు హైదరాబాద్ వెళ్ళారు. రిజల్ట్సు వచ్చేశాయి. పుల్లయ్యగారింటి దగ్గర్నుంచి నిర్మాత వెంకటేశ్వర్లుగారి ఫోన్. "మీరు చెప్పిందే జరిగింద"ని. పుల్లయ్యగారి కూతురు రాధమ్మ అందట "శర్మగారొక్కరే బ్రహ్మాండంగాచెప్పారు ముందుగా" అని. అనేక చోట్లనుంచీ ప్రముఖుల నుంచీ కాగడాకు టెలిఫోన్లు "విప్లవాభినందనలు" అంటూ! అనవసరంగా హీరో అయిపోయాడు శర్మ పరిశ్రమలో!

తెలుగు ఫిలిం పరిశ్రమ జనతాకు ఎందుకు సహకరించలేదు!

ఎన్నికల ప్రోపగాండాకు వెళ్ళిన (కాంగ్రెస్ కోసం) దిలీప్ కుమార్ మనోజ్ కుమార్ జానీవాకర్లకు చెప్పులతో సమాధానం చెప్పారు ప్రజలు. జనతాను సమర్థించిన శతృఘ్నసిన్హా రాజేష్‌ఖన్నా దేవానంద్ వగైరాలకు లారెల్స్ 'లభించాయి. తర్వాత యీ హీరోలు రాజ్‌ఘాట్ "శపథం"లోకూడా పాల్గొన్నారు శుక్లాకు తగిలిన చావు దెబ్బకు మనస్సులు ఉప్పొంగిపోతుండగా. సినిమావాళ్ళు కూడా ప్రజాభిప్రాయం ప్రకారం పోవాలిగాని ప్రభుత్వాల మెప్పుకోసం కుక్క బ్రతుకులు బ్రతక్కూడదన్న వాస్తవాన్ని సోదాహరణంగా నిరూపించారు బొంబాయి ప్రముఖులు. మద్రాసు పరిశ్రమ అంతగా ముందుకు రాకపోవడానికి రెండు కారణాలున్నాయి. ఒకటి ఆంధ్ర ప్రభుత్వం తెలుగు పరిశ్రమను ఎంతో ఎంకరేజ్ చేసింది. అది కట్టిపారేసింది వీళ్ళ నోళ్ళని! రెండోది జనతాకు సపోర్టు కావాలని ఎవరూ ముందుకొచ్చి పరిశ్రమను ముందుకు లాగలేదు. ఎవరు "ఇనీషియేట్" తీసుకున్నా తెలుగు పరిశ్రమలో కనీసం సగం భాగం ముందుకొచ్చేది ధీరోచితంగా. చాలామందికి ఎవరికి వారికి ముందుకు దూకాలన్న భావం వున్నా దారితీసినవాడు కనిపించలేదు. ముందుకు రావాలని కోరినవాడూ కనిపించలేదు. అది ఆంధ్రా జనతా పొరబాటు. ఆంధ్రా జనతా సినిమావార్ని మేగ్జిమం మరచిపోయింది. సినిమా వాళ్ళు వెళ్ళి ఉపన్యాసాలు యిస్తే జనతా గెలుస్తుందని కాదు యిక్కడి భావం. కనీసం ఆర్థికంగా కొన్ని లక్షల సహకారం లభించి వుండేది. "నన్నడిగితే నేనిస్తాను" అన్న వాళ్ళే ఎక్కడ చూసినా. కాని ఎవడూ రాలేదు. ఎవర్నీ పలకరించలేదు. ఇది ఆంధ్రదేశపు జనతా నాయకత్వపు లోపం. ప్రజాస్వామ్యం బ్రతికి బట్టకట్టుకోవాలని మద్రాసు పరిశ్రమ కోరుకున్నంతగా ఆంధ్రదేశం కోరుకోలేదు. 'దొరలకూ' "అజ్ఞానానికే" విలువ పెరిగిందక్కడ!

సమాచార మంత్రి శుక్లా ఓటమిని బొంబాయి పరిశ్రమతోబాటు మద్రాసు పరిశ్రమకూడా మనస్సాక్షిగా కోరుకుంది. ఓడిన తర్వాత దేవుడికి దండాలు పెట్టింది.

ఎన్నికల్లో తెలుగురచయితల రాణకురాని ఉపన్యాసాలు!!

తెలుగు సినిమా రచయిత శ్రీ మహారథి ఆంధ్రదేశం పోయి పలు ప్రాంతాల్లో జనతాపార్టీ తరపున ఉపన్యాసాలు యిచ్చివచ్చారు. ఆంధ్రదేశంలో జనతా 'స్వీప్' ఖాయం అని చెప్పారు తిరిగొచ్చి. రిజల్ట్సు విన్న తర్వాత అందరూ అయన్ని ఒకటే వేళాకోళాలు! తేరుకుని జవాబు చెప్పుకుందుకు కొన్ని గంటలు పట్టిందాయనకు. రచయిత మోదుకూరి జాన్సన్ మొదట రెండు మూడుచోట్ల కాంగ్రెస్ తరపున ఉపన్యాసాలిచ్చి సడన్‌గా జనతా తరపుకు మారిపోయి ప్లేటు మార్చేశారని అనేక చోట్లనుంచి వార్తలు! నవ్వులు!

పాపం—గెలిచికూడా అజాగళస్థనాలుగానే మిగిలారు!

మద్రాసులో ఇందిరా కాంగ్రెస్సూ అన్నా డి. యం. కె. కలిసి పనిచేశాయి గనుక రెండింటికీ చెందిన సినిమాహీరోలు శివాజీగణేశన్, యం. జి. ఆర్. ఒకేవేదిక మీద ఉపన్యాసాలిచ్చారు అనేకచోట్ల. ఈ యిద్దర్నీ తమిళ ప్రజలు చిన్నసైజు ఆవుదూడలు అన్నారు! చివరికి గెలిచారు దాదాపు 20 సీట్లు సంపాదించుకుని. సెంటర్లో జనతా గెలిచేసరికి యీ యిద్దరూ కేవలం, ఎంత గెలిచినా అజాగళస్థనాలు (మేకచళ్లు) గానే మిగిలిపోయారు. బ్లాక్ మనీ గురించీ స్మగ్లర్లగురించీ కరుణానిధి కరప్షన్ గురించీ తెగ వాగేశారు యిద్దరూ వేదికలమీద. ఎన్నికల రిజల్ట్సు వచ్చేంతవరకూ సినిమా షూటింగుల్లో శివాజీ తానే భారతదేశపు ప్రధానమంత్రి కాబోతున్నంత పోజు ప్రారంభించారు! రిజల్ట్సు తేలిన తర్వాతముఖంమీదనే నలుగురూ నవ్వడం ప్రారంభించేసరికి వెలవెలబోయిన ముఖం తోటలకాయ క్రిందకు దించుకోవడం ప్రారంభించారట! అంతవరకూ మొరార్జీని తిట్టిపోసి, దేశనాయకుడు జయప్రకాష్‌ను "ఉరితియ్యాల"న్న యం. జి. ఆర్. తక్ష

(తరువాయి 14వ పేజీలో)



చీర పాతది. పిల్ల పేదది. చూపు చూస్తుంటే కష్టాలు కొన్ని తొంగి చూస్తున్నాయి. పేదరికమూ కష్టాలూ కొందరాడపిల్లల్లో నీరసానికి బదులు సౌష్టవాల్ని సృష్టిస్తాయి! అన్ని కష్టాల్లో కూడా పైట చాటు పరువాలు ఎందుకంత నిక్కచ్చిగా నిలబడ్డాయన్నది సాగర్ చిత్రవారి "స్నేహం"లో హలం ద్వారా తెలుస్తుంది మనకు!

ఎడిటర్స్ మెయిల్

(12వ పేజీ తరువాయి)

పెళ్ళికో సంకురాయిదగ్గరకు పోయాను. నా ఖర్మగాలి మీరు తిని పారేసిన అరిటిపండు తొక్కమీద జారిపడ్డాను. తొడ విరిగిపోయిం దన్నంత భయం వేసింది. నా ఖర్మ కాకపోతే అరటి పళ్ళ తొక్కలు నడిచేచోట వేసుకుంటారటండీ ?" అని! పాపం భర్త మళ్ళీ మధ్యాహ్నం కాలేజీకి లేచిపోతున్నా అరగంట పిసిగాడు ఆ అందాల తొడను !!

శ్రీ శుక్లా ఓటమికి చలనచిత్ర పరిశ్రమ హర్షధ్వానాలు: కాంగ్రెస్ ప్రచారకులు దిలీప్‌కుమార్ ప్రభృతులకు చెప్పులు: జనతా 'ప్లెడ్జ్'లో ఫిలిం ఆర్టిస్టులకు ప్రాధాన్యత: జయప్రకాష్‌ను యం. జి. ఆర్. ఉరితియ్యలేక పోయారు: కాగడా కామెంట్స్

సైడ్ లైట్స్

ఆమే ప్లేటుమార్చి ప్రధానమంత్రి మొరార్జీకి ఎవరూ పంపనంత "శుభాకాంక్ష" పంపించేశారు! వ్యభిచారికైనా సిగ్గు బిడియాలు వుంటాయేమోగాని రాజకీయవేత్తలకు వుండవు అన్నది యదార్థమైంది!

యం. జి. ఆర్. అధికారంలోకి వస్తే శ్రీ జయప్రకాష్‌ను ఉరితీస్తారు!

"ఇదే మరో దేశప్రభుత్వమైతే జయప్రకాష్‌ను ఉరితీసి ఉండేది" అన్నారు యం.జి.ఆర్. ఒక సభలో. అంతవరకూ కాంగ్రెస్‌మీద వున్న సింపతీకూడా పోయింది 'అప్పర్ క్లాస్' ప్రజల్లో యీ వెకిలి మాటతో! కనుకనే యం. జి. ఆర్ గెలిచినా ఆయనకూ కాంగ్రెస్‌కూ వచ్చిన ఓట్లు యిరవై ఒక్క లక్షలే. ఓడిపోయిన జనతాకు వచ్చిన ఓట్లు సుమారు 22 లక్షలు. ఆ పాడుమాట ఆయన్నుంచి వచ్చి వుండకపోతే మరో పదిలక్షల ఓట్లు పడివుండేవి. ఎనభై అయిదేళ్ళ వయసున్న ఓ కాంగ్రెస్ వృద్ధుడు "ఛీ ఛీ! వీడి అర్హతెంత అంతవాణ్ణి అంత మాట అనడానికి? ఆయన పక్కని నుంచుంచుకు కూడా అర్హతలేని మనిషే!" అని బాధపడిపోయాడు! దాదాపు ఎక్కడ చూసినా యిదేమాట! అగస్టు విప్లవయోధుడు శ్రీ జయప్రకాష్‌ను ఉరితీసి వుండేవాడే యం. జి. ఆర్. ప్రధాని అయితే! అక్కడికి యీ జాతి అదృష్టాన్ని మెచ్చుకోవచ్చు!!

యం. జి. ఆర్. బ్లాక్ బిజినెస్ కవి కన్నదాసన్ ఛాలెంజ్!!

సెంటర్లో జనతా ప్రభుత్వంలోకి రాగానే, మద్రాసులో యం. జి. ఆర్. అండ్ కో గెలిచిన వెంటనే కవికన్నదాసన్ ఒక స్టేట్‌మెంటు యిచ్చారు పత్రికలకు. "కరుణానిధి కరప్షన్‌ను గురించి జయప్రకాష్ నీతి నియమాల్నిగురించి రంకెలు వెయ్యగలిగిన యం. జి. ఆర్. ప్రతిచిత్రానికీ నటుడుగా ఎంతెంత బ్లాక్‌మనీ తీసుకున్నాడో తను రుజూ చెయ్యగల"నన్నారు ఆయన. "చిత్రానికి ఆరులక్షలు తీసుకుంటూ అందులో 'వన్‌ఫోర్తు' కూడా 'వైట్' చూపించకుండా బ్రతికిన యం. జి. ఆర్. బ్రతుకును కేంద్రప్రభుత్వం తక్షణం బజార్న పారెయ్యాలి" అని హెచ్చరించారాయన. యం. జి. ఆర్. అవినీతిని తాను "విట్నెస్"గా ఋజువుచేస్తాను అని కేంద్రాన్ని హెచ్చరించా రాయన. చూద్దాం. రేపు బ్లాక్‌మనీమీద ఏ ఎంక్వైరీవస్తుందో! అద్దాల కొంపల్లో బ్రతికేవాడు మరొకడి కొంపమీద రాళ్ళు విసరకూడదన్న అనుభవాన్ని యం. జి. ఆర్. త్వరలోనే సాధించుకోవచ్చు! యీ గెలుపుకంటే యం. జి. ఆర్.కూ కాంగ్రెస్‌కూ ఓటమే మెరుగు అయివుండేది నిజానికి!

స్నేహలతారెడ్డికి జరిగిన ఘోరాన్ని పట్టించుకోలేదు హీరోలు!!

చలనచిత్ర పరిశ్రమకూ నిర్మాతలకూ తగిన ఫ్రీడమ్ వుంటుందనీ, పరిశ్రమకు చెందిన వ్యాపార వ్యవహారాల్లో ప్రభుత్వం జోక్యంవుండదనీ వున్న ల పరిస్థితుల్ని కూడా పరిశ్రమ అభివృద్ధికి అనుగుణంగా మారుస్తామనీ సెన్సార్ విధానాల్ని విశృంఖలంగా విధించబోమనీ, పత్రికలకు సంపూర్ణ స్వాతంత్ర్యం తధ్యమనీ ప్రస్తుత కేంద్ర మంత్రులు చేస్తున్న ప్రకటనలు పరిశ్రమకు కొత్త ఊపిరి పోశాయి. "సంస్కార" నిర్మాత నటి స్నేహలతారెడ్డిని జైల్లోపెట్టి వక్షోజాలు కొరికిపారేసిన అమానుష ఉదంతాన్ని పరిశ్రమ మరచిపోదు" అన్నారు యీమధ్యనే జరిగిన ఒక ప్రెస్ కాన్ఫరెన్సులో ఒక ప్రముఖ నిర్మాత. స్నేహలతారెడ్డి ఘోర మరణాన్ని గురించి కించిత్తుకూడా మాట్లాడలేదింతవరకూ శివాజీగాని యం. జి. ఆర్. గాని!! ఇందిర ఎమర్జన్సీ భక్తులు గదా మరి? సాటి తార ఏమైతే ఏమిటి!!

ఎన్నో చదవచ్చు యిక పత్రికల్లో రేప్ కధలూ ఆత్మహత్యల గాధలూ!

నేను పోతేపోయాను, అది నా ఖర్మ, కాని నా కారణంగా మా అమ్మకూడా పోయింది. ఆమె నిజానికి నిస్వార్ధజీవి అంటూ బాధపడిపోతున్నాడిప్పుడు ఆంధ్రదేశంలో కొత్త రఘురామయ్యచేతా, జలగం వెంగళరావుచేతా పాదాలు కడిగించుకున్న అర్ధరాత్రి పైకొచ్చేసిన అలనాటి ప్రముఖ "హీరో" సంజయ్‌గాంధీయు. పి.లో పదిహేనులక్షలమంది "మగతనాల్ని" కోసిపారెయ్యడానికి సంకల్పించి, కనీసం నాలుగులక్షలమంది మగతనాల్నైనా కోసిపారేసినమహామగవాడుగదా మరి! చివరికో పెద్దస్టంటు! తన్నెవరో కాల్చి చంపబోయారట! మహాత్మా గాంధీయో జాన్‌కెన్నడీయో అయిపోయి పేరు సంపాదించేసుకోవాలనుకున్నాడు. ఆయనకు మన సానుభూతి. సంజయ్‌గాంధీమీద 46 అభియోగాలు వున్నాయి. త్వరలోనే బయట పారేస్తాను అన్నారు జనతా నాయకుడు సుబ్రహ్మణ్యస్వామి! అనేకానేక బొంబాయి తారల కధలూ, ఒక ప్రముఖ లిక్కర్ కంపెనీ కూతురు ఆత్మహత్యకు చెందిన అసలు కధా ఎన్నో బయటపడతాయి అని ఆశిద్దాం "మారుతి" కారుతో సహా! సంజయ్‌గాంధీ పుణ్యమా అని కొన్నేళ్ళపాటు మనం పత్రికల్లో అనేకానేక సంచలన గాధలూ, రేప్ ఘట్టాలూ అనేకానేకమంది ఆడపిల్లల చావులకు వెనుకనున్న కుంభకోణాలూ చదవబోతున్నాం! పత్రికలకు ఫ్రీడమ్‌తోబాటు పాఠకులకు యిదో పెద్దవిందు కాగలదు!

జనతాకు వెయ్యబోయి మరచి కాంగ్రెస్ పెట్టెల్లో పారేశారు ఆంధ్రులు!

ఆంధ్రదేశంలో కాంగ్రెస్ గెలిచింది. ముఖ్యమంత్రికి పేరొచ్చింది. ఏం లాభం? రేపు అన్ని రాష్ట్రాల్లోనూ రాష్ట్రపతిపాలన ఏర్పడకనూ తప్పదు. తిరిగి అసెంబ్లీ ఎన్నికలు జరక్కనూ తప్పదు. ఆంధ్రాలోని ప్రజలు అర్ధాంతరంగా ఏదివెయ్యకూడదో అదివెయ్యకపోతే ఆంధ్రులే కారని మరోసారి నిరూపించుకున్నారు. అప్పుడు ఆంధ్రా యాజిటేషన్ అంటూ అజ్ఞంటుగా కొంపలంటుకున్నంతగా ముందుకు దూకి దేశాన్ని చేజేతులా నాశనం చేసుకొన్నారు "ప్రపంచ చరిత్రలోనే కనివిని ఎరుగని మహా విప్లవం" అంటూ రేగదూడలా చిన్న చిన్న రంకెలు వేసిన బి. వి. సుబ్బారెడ్డి, రత్యంతాన రాలిపోయిన రసంతర్వాత వచ్చే సిరసంలా నేలకూలిపోయారు. జలగం వెంగళరావుగారికి ఎందుకోతెలియకుండానే మహదావేశంతో దండలు పారేశారు పెద్ద పెద్ద ఊరేగింపులు జరిపి! ఈ ఎన్నికల్లో "యీ దెబ్బతో ఆంధ్రాలో కాంగ్రెస్ గోవిందా" అన్నారు ప్రజలు. కాంగ్రెసును విపరీతంగా గెలిపించేశారు ఓటు జనతా పెట్టెల్లో వెయ్యబోయి మరచి కాంగ్రెస్‌పెట్టెల్లో పారేసి! పరపు సహనం, మంత్రులు చెప్పే మాటలమీద మర్యాదా జన్మతో వచ్చిన సంస్కారం ఆంధ్రులకు!!



ఎర్రగుమ్మడికాయలా ఎదిగింది పిల్ల. పాంటులో ప్రతి ఆడపిల్లా బాగుండదు. పాంటు పిటపిట లాడగలిగినప్పుడే ఆ పాంటుకి ఒకఅర్థమూ ఒక సార్థకతా లభిస్తాయి. ఈ పిల్ల పేరు రజని. భవిష్యత్తు ఎంత బ్రహ్మాండంగా వుంటుందో యింతగా ఎదిగిన విగ్రహాన్ని బట్టి వూహించవచ్చు. తెలుగు పారిశ్రామికులకు కావలసిన సొగసులన్నిటినీ సవాబుగా పెంచుకున్న యీ పిల్లను లక్ష్మీకాంత్‌తో కలిసి "గడుసు అమ్మాయి"లో చూడగలం!

మద్రాస్ బై నైట్

(సీరియల్)

మద్రాసులో ప్రతి పేటలోనూ ఒకామె రింగులీడర్‌గా వుంటుంది. ఈమె సర్కిల్‌లో యిరవైమంది నుంచి వంద మందిదాకా "వ్యాపారానికి" ఉపకరించే యువతులుంటారు. పోలీసు నిఘా సహజంగా వుంటుంది. కాని ఒక్కొక్క సర్కిల్‌కు చెందిన 'యజమాని'ని పలకరిస్తే, ప్రశ్నిస్తే తనకెంతమంది పెద్ద పెద్ద పోలీసు అధికార్లు తెలుసునో ఎంత ఇన్‌ఫ్లూయెన్స్ వుందో చెబుతుంది. ఆంధ్రా నుంచి ఓ చిన్న సూట్‌కేస్‌తో అమ్మతోనూ నాన్నతోనూ చెప్పకుండా సినిమాల్లో చేరిపోయి "వాణిశ్రీ"లా కార్లో తిరిగేద్దామని కొంతమంది ఆడపిల్లలు వస్తూవుంటారు. పరిశ్రమలో తనకు చాలా యిన్‌ఫ్లూయెన్స్ వుందని చెప్పి నమ్మించి సెంట్రల్ స్టేషన్‌లోనో బస్‌స్టాండ్స్‌లోనో ఆ ఒంటరిగా వచ్చిన పిల్లలకు లిఫ్టు యిచ్చేస్తూ వుంటారు కొందరు. ఆ పిల్లలు ఆ తర్వాత కొన్నికొన్ని సర్కిల్స్‌లో కనిపిస్తూ వుంటారు, సాయంత్రమైతే తలనిండా మల్లెమాలలూ ఒంటినిండా ఘుమఘుమలాడే సెంటూ పూసుకుని. వీళ్ళు తెల్లవారేప్పటికి సంపాదించేది ఎక్కువ. పొద్దున్నకి సొంతానికి మిగుల్చుకోగలిగేది తక్కువ! ఎంతటి అందగత్తె అయినా పచ్చనోటుకి పలుకుతున్నప్పుడు అనవసరంగా వేషం యిచ్చి సహకరించే దెవడు గనుక! ఒకవేళ అలాటి కొంపల్లోంచి కూడా ఏపిల్లయినా పైకొచ్చి ఓ పెద్ద తార అయితే "అమ్మా" అని పిలవడానికి కూడా సిగ్గుపడదు పరిశ్రమ! నవారు కుర్చీలూ, ఆ కుర్చీలు కూడాపట్టుకుని తిరిగేవాళ్ళూ సర్వసహజం! మూణ్ణెల్ల క్రితం కలుసుకున్న పిల్ల పొజిషన్ మారి యీరోజు కలుసుకుంటే అలనాటి జ్ఞాపకాన్ని పూర్తిగా మరచిపోయినట్టే కనిపిస్తుంది సరికొత్త స్టైయిల్‌లో! పూరికొంప పెద్ద బంగళాగానూ మారిస్ కారు యింపాలా కారుగానూ మారిపోతూ వుంటాయి తెల్లవారేప్పటికి కొన్నిచోట్ల!

అర్ధరూపాయి అడిగి పట్టుకెళ్ళి రెండిడ్లీ తిని ఒక కాఫీ త్రాగాడు ఒక రోజులలో ఓ పెద్దమనిషి. ఆ తర్వాత ఎలా మారిపోయాడో ఏంజరిగిందో తెలియదు, రోజు కోరకం వెయ్యిరూపాయలడ్రస్‌లో సొంత కార్లో కనిపించేవాడు. "కిటుకు" చెప్పమని కాగడాశర్మ ప్రశ్నిస్తే "పాడుపేపరు మానేసి నాతో రా—నెలకు పాతికవేలు ఆదాయం చూపిస్తా" నన్నాడు! ఓ పెద్ద కంపెనీ వుందట పైకి "ఫైనాన్స్" బోర్డు! లోపల స్మగ్లింగు! ఏదో కార్లో ఏదో వేసుకుపోయి కోయంబత్తూరులోనో తిరుచ్చిలోనో అయినవాళ్ళకి అప్పగించేసి రాగలిగితే (పోలీసులకు దొరక్కుండా) పదివేలు చేతికిస్తారట పంపినవాళ్ళు. పట్టుబడితే జైలు నుంచి వచ్చేవరకూ ఫామ్లీలను పోషిస్తుందట ఆ కంపెనీ! మూడుసార్లు "సక్సెస్‌ఫుల్"గా పని ముగించుకుని రాగలిగితే పాతికవేలూ, ఓ కారూ సొంతాని కిచ్చేస్తారట! "నన్నిలా బ్రతకనియ్యి. నువ్వెప్పుడూ యిక్కడకు రాకు!" అన్నాడు కాగడా శర్మ. పెద్దనవ్వునవ్వి "ఒట్టి చచ్చు ఘటం" అంటూ చక్కాపోయాడు ఆ మిత్రుడు! (సశేషం)



అవసరం అర్జంటుగా ముంచుకొచ్చినప్పుడు ఆడదానికి వీభూది పుండ్రాలు పెట్టుకున్న వృద్ధశిఖామణి అయినా ఒకటే, మగానికి మూడు పదిక్కుండా లొంగిపోయే ప్రౌఢ వయస్సుకి చెందిన పనిమనిషి అయినా ఒకటే! డి. వి. ఎస్. వారి "జీవితనౌక"లో అలాటి సత్యాన్ని దేన్నో బుజా వెయ్యబోతోంది మనకు జయప్రద! చూద్దాం !!

పరకాయ ప్రవేశం

(2వ పేకీ తరువాయి)

ఎవరి సామ్రాజ్యమూ ఎప్పుడూ శిథిలం కాదు. మీరన్నట్టు ఔరంగజేబుల ప్రక్కనే శివాజీలు పుడుతూ వుంటారు. శివాజీల తర్వాత మళ్ళీ ఔరంగజేబులు వస్తూనే వుంటారు. అది అసలు సిసలైన మనదేశ చరిత్ర! చరిత్ర చక్రం అలాంటిది. తిరుగుతూనే వుంటుంది!

సారీ! మీరు చెప్పింది నిజమే! నాకు కొంత తెలుసు అనుకున్నాను జాతి చరిత్రా దేశ చరిత్రా! మీరు చెప్పిన చరిత్రలోనూ యదార్థం వుంది. మీకు మళ్ళీ మంచి రోజులు వస్తాయనే నమ్మకం కలుగుతోందిప్పుడు నాకు!....వస్తాను! సెలవు!

కొత్త సంగతులు

(4 వ పేజీ తరువాయి)

కాగితాలు తీసి పదిసార్లు చూపించు—చాలు" అన్నాడు మరో మిత్రుడు! ఇలాటి కథలు ఎన్నో! ఎన్నెన్నో! అయితే యిలాటి సంఘటనలు మద్రాసువంటి మహానగరాల్లో ఎక్కువ!

పీటిలో నిజమెంత?—ఇదిగో నిజం!!

మద్రాసు టి. నగర్‌లోని ఉస్మాన్ రోడ్‌లో కె. సుబ్రహ్మణ్యం అనే ఒక డాక్టరు వున్నారు. యీయన ప్రాక్టీసు ఎక్కువగా హోమియోపతి. ఇతగానికి ఒక చిన్న యింగ్లీషు డాక్టర్ ఫ్రెండ్ వున్నారు. ఇతడి సహకారంతో ఆ హోమియోపతి సుబ్రహ్మణ్యంగారు 1963 నుంచి 76 ఆఖరు వరకూ సుమారు 10000 గర్భనిరోధ చికిత్సలు (ఎబార్షన్స్) చేసి పారేసాడు. ఎబార్షన్‌ను ప్రభుత్వం లీగలైజ్ చేసింది. ఏ పెద్ద డాక్టరు దగ్గరకు వెళ్ళినా సులువుగా ఎబార్షన్ జరిపించుకోవచ్చును. కాని అక్కడకు వెడితే భర్త పేరో తండ్రిపేరో తక్కువ వివరాలో చెప్పాలి. వివరాలు రిజిష్టరు అవుతాయి. కాగా సుబ్రహ్మణ్యం గత పదమూడేళ్ళలో జరిపిన 10000 ఎబార్షన్సూ ఆడపిల్లల తల్లిదండ్రులకుగాని తదితరులకుగాని తెలియకుండా "రహస్యంగా" జరిపినవే అయి వుంటాయిగదా! నిజం బైటకు చెప్పుకోలేని ఆడపిల్లల భయం కారణంగా "రహస్యంగా" పదమూడేళ్ళలో పదివేలమందికి చకచకా ఎబార్షన్స్ జరిపించేశాడంటే దాని అర్థం: ఉదయం తొమ్మిది గంటలకు పోతే మధ్యాహ్నం ఒంటిగంటలోగానే పని పూర్తి చేసుకుని నీరసంగా కొంపలకు చేరిపోవచ్చు యీ ఆడ పిల్లలందరూ! "అదేమిటి అలా వున్నావని" యింట్లో ఎవరైనా ఆ నీరసాన్ని గురించీ బాధను గురించీ ప్రశ్నిస్తే "తలనొప్పి" అనో మరొకటి అనో చెప్పుకోవచ్చు! కొంతమంది "చికిత్స" సక్రమంగా జరక్క చచ్చిపోయి వుండవచ్చు కూడా. ఏ తల్లిదండ్రులు లోకానికి చెప్పుకోగలరు తమ బిడ్డ చావుకు కారణం? ఆ తర్వాత చికిత్సలుచేసిన డాక్టర్ల వల్ల ఆ చావులకు కారణాలు తమకు తెలిసినా చెప్పుకోలేరుగా!

సదరు డాక్టరు సుబ్రమణ్యం "చికిత్సాస్థానం" తవ్వి పరిశీలిస్తే మాసాలవయస్సులుగల పిండాలకు చెందిన చిన్న చిన్న శారీరక శిథిలాలు ఎన్నో బయట పడ్డాయట కూడా!

ఈ మధ్యనే సదరు డాక్టర్ సుబ్రహ్మణ్యాన్ని ఆయన ఫ్రెండ్ డాక్టర్నీ పోలీసులు అరెస్టు చేశారు కొన్నికొన్ని ఎబార్షన్స్‌కు చెందిన వ్యవహారాలు బైటపడి! పై వివరాలు ప్రస్తుతం అభియోగాలుగానే మనం పరిగణించాలి—కోర్టు నిర్ణయాలు తేలేంతవరకూ.

ఒక్క మద్రాసు టి. నగర్‌లోనే పదమూడేళ్ళలో పదివేల ఎబార్షన్స్ జరిగాయంటే దేశం మొత్తం ఎంత ప్రగతి పథంలో పురోగమిస్తోందో జాతిఎంతగా ముందుకు సాగుతోందో "యీజీ"గానే వూహించుకోవచ్చు!

మార్చినెల 'కేరవాన్' పత్రికలో పై ఉదంతం సమగ్రంగా ప్రచురించబడింది. ఆ ఉదంతం 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' దినపత్రిక ప్రచురించిన వార్తలనుబట్టి వివరించడం జరిగింది!

ఇప్పుడీ దేశంలో ఎంతమంది సుబ్రహ్మణ్యాలున్నారో ఎన్నివేల ఎబార్షన్స్ రోజూ రహస్యంగా సాగిపోతున్నాయో తల్చుకుంటే వూహించుకుంటే ఆశ్చర్యంగానే వుంటుంది మరి! కాని యదార్థం.

ప్రభుత్వం యిలాటి పరిస్థితులకు తక్షణం పరిష్కార మార్గం ఆలోచించాలి. లక్షలాది యువతుల ప్రాణాల్ని కాపాడాలి!

పేకేటి పేజీ

కాగడాలో వచ్చే సంచిక నుంచి సుప్రసిద్ధ నటుడూ ప్రసిద్ధ రచయితా "పేకేటి పేజీ" వుంటుంది. ఎక్కడెక్కడి కుంభకోణాలు బైటపడతాయి ఆశీరికలో!

Printed by M. Mallikarjuna Rao at Bhanodaya Printers, No. 18, 1st Cross Street, C.I.T. Nagar, Madras-35.
Editor: K. Kameswara Sarma, Phone : 442036. Publisher : DOCTOR Phone: 441316

KAGADA 1-4-77 16 R. N. No 8233/57 REGD. No. M. 7567. Rs. 1

కాగడా

జగపతి ప్రసాద్: జర్నలిజం చర్చ
మాజీ ప్రధాని గాంధీ: మరో పునఃప్రవేశం
అలుమగలు: బంగారక్క: సమీక్ష
నిప్పురవ్వలు: కొత్తసంగతులు: అవీ ఇవీ
సంభవామి యుగేయుగే: జై ప్రకాష్ విజయం



3 ఏళ్ళలో ఒక పేటలో 10 వేల అబార్షన్స్!!